## రెండవ పాఠం
## الدرس الثاني

### నమాజ్ కు సంబంధించిన ముఖ్య విషయాలు
### الأمور المتعلقة بالصلاة

1- సామూహికంగా నమాజు చేయడం పురుషులపై విధిగా ఉంది, ఈ హదీసు ఆధారంగా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు: "నమాజు చేయించడానికి ఒకరిని ఆదేశించి, సామూహిక నమాజులో పాల్గొనని వారి వైపుకు తిరిగి వారు ఇండ్లల్లో ఉండగా వారి గృహాలను తగలబెడదామని ఎన్నో సార్లు అనుకున్నాను". (బుఖారి 2420, ముస్లిం 651).

2- ముస్లిం వ్యక్తి శాంతి, నిదానంగా త్వరగా మస్జిదుకు రావాలి.

3- మస్జిదులో ప్రవేశిస్తూ కుడి కాలు ముందు వేసి చదవండి: **అల్లా హుమ్మఫ్ తహ్ లీ అబ్వాబ రహ్మతిక**. (ముస్లిం 713). (ఓ అల్లాహ్ నా కొరకు నీ కరుణ ద్వారాలు తెరువు).

4- కూర్చునే ముందు రెండు రకాతులు తహియ్యతుల్ మస్జిద్ చేసుకోవడం సున్నత్. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారని, అబూ ఖతాద రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: "మీలో ఎవరైనా మస్జిదులో ప్రవేశిస్తే కూర్చునే ముందు రెండు రకాతుల నమాజు చేసుకోవాలి". (బుఖారి 444, ముస్లిం 714).

5- నమాజులో సతర్ తప్పనిసరి. పురుషుల సతర్ నాభి నుండి మోకాళ్ళ వరకు, స్త్రీల పూర్తి శరీరమే సతర్, నమాజులో కేవలం ముఖము తప్ప.

6- కాబా వైపునకు అభిముఖమై ఉండుట తప్పనిసరి. నమాజు అంగీకారానికి ఇది ఒక షరతు. ఏదైనా బలమైన కారణం ఉంటే తప్ప. ఉదా: వ్యాది లేదా మరేదైనా కారణం.

7- ప్రతీ నమాజు దాని సమయములో చేయాలి. సమయానికి ముందు చేయుట సమ్మతం కాదు. సమయం దాటి చేయడం నిషిద్ధం.

8- నమాజుకై శీఘ్రముగా సమయంలో రావడం, తొలి పంక్తిలో చేరుకోవడం, నమాజు కొరకు వేచించడం, ఇవన్నియూ చాలా గొప్ప ఘనతగల కార్యాలు. ప్రవక్త ﷺ బోధించారని, అబూ హురైర ؓ ఉల్లేఖించారు: "అజాన్ పలకడం మరియు మొదటి పంక్తిలో చేరడం ఎంత పుణ్యకార్యమో ప్రజలకు గనక తెలిస్తే, ఆ అవకాశాలు చీటి (ఖుర్అ) పద్దతి ద్వారా మాత్రమే లభిస్తాయని తెలిస్తే, వారు తప్పకుండా పరస్పరం చీటి వేసుకొందురు. అలాగే వేళ కాగానే తొలి సమయంలో నమాజుకు రావడంలో ఎంత పుణ్యముందో తెలిస్తే, అందులో కూడా ప్రజలు ఒకర్నొకరు మించిపోవడానికి పోటీపడుదురు. .....". (బుఖారి 615, ముస్లిం 437). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రబోధించారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: "నమాజు కొరకు వేచిస్తూ ఉన్న వ్యక్తికి నమాజు చేస్తున్నంత పుణ్యం లభిస్తుంది". (బుఖారి 659, ముస్లిం 649).

## రెండవ పాఠం / الدرس الثاني

### నమాజ్ కు సంబంధించిన ముఖ్య విషయాలు / الأمور المتعلقة بالصلاة

1- సామూహికంగా నమాజు చేయడం పురుషులపై విధిగా ఉంది, ఈ హదీసు ఆధారంగా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు: "నమాజు చేయించడానికి ఒకరిని ఆదేశించి, సామూహిక నమాజులో పాల్గొనని వారి వైపుకు తిరిగి వారు ఇండ్లల్లో ఉండగా వారి గృహాలను తగలబెడదామని ఎన్నో సార్లు అనుకున్నాను". (బుఖారి 2420, ముస్లిం 651).

2- ముస్లిం వ్యక్తి శాంతి, నిదానంగా త్వరగా మస్జిదుకు రావాలి.

3- మస్జిదులో ప్రవేశిస్తూ కుడి కాలు ముందు వేసి చదవండి: **అల్లా హుమ్మఫ్ తహ్ లీ అబ్వాబ రహ్మతిక**. (ముస్లిం 713). (ఓ అల్లాహ్ నా కొరకు నీ కరుణ ద్వారాలు తెరువు).

4- కూర్చునే ముందు రెండు రకాతులు తహియ్యతుల్ మస్జిద్ చేసుకోవడం సున్నత్. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారని, అబూ ఖతాద రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "మీలో ఎవరైనా మస్జిదులో ప్రవేశిస్తే కూర్చునే ముందు రెండు రకాతుల నమాజు చేసుకోవాలి". (బుఖారి 444, ముస్లిం 714).

5- నమాజులో సతర్ తప్పనిసరి. పురుషుల సతర్ నాభి నుండి మోకాళ్ళ వరకు, స్త్రీల పూర్తి శరీరమే సతర్, నమాజులో కేవలం ముఖము తప్ప.

6- కాబా వైపునకు అభిముఖమై ఉండుట తప్పనిసరి. నమాజు అంగీకారానికి ఇది ఒక షరతు. ఏదైనా బలమైన కారణం ఉంటే తప్ప. ఉదాః వ్యాది లేదా మరేదైనా కారణం.

7- ప్రతీ నమాజు దాని సమయములో చేయాలి. సమయానికి ముందు చేయుట సమ్మతం కాదు. సమయం దాటి చేయడం నిషిద్ధం.

8- నమాజుకై శీఘ్రముగా సమయంలో రావడం, తొలి పంక్తిలో చేరుకోవడం, నమాజు కొరకు వేచించడం, ఇవన్నియూ చాలా గొప్ప ఘనతగల కార్యాలు. ప్రవక్త ﷺ బోధించారని, అబూ హురైర رضي الله عنه ఉల్లేఖించారుః "అజాన్ పలకడం మరియు మొదటి పంక్తిలో చేరడం ఎంత పుణ్యకార్యమో ప్రజలకు గనక తెలిస్తే, ఆ అవకాశాలు చీటి (ఖుర్అ) పద్దతి ద్వారా మాత్రమే లభిస్తాయని తెలిస్తే, వారు తప్పకుండా పరస్పరం చీటి వేసుకొందురు. అలాగే వేళ కాగానే తొలి సమయంలో నమాజుకు రావడంలో ఎంత పుణ్యముందో తెలిస్తే, అందులో కూడా ప్రజలు ఒకర్నొకరు మించిపోవడానికి పోటీపడుదురు. .....". (బుఖారి 615, ముస్లిం 437). ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రబోధించారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "నమాజు కొరకు వేచిస్తూ ఉన్న వ్యక్తికి నమాజు చేస్తున్నంత పుణ్యం లభిస్తుంది". (బుఖారి 659, ముస్లిం 649).